సమస్యలపై వినతులు ఇచ్చేందుకు గ్రీవెన్స్‌కు తరలివచ్చిన ప్రజలు

# గ్రీవెన్స్‌కు వినతుల వెల్లువ

- కలెక్టరేట్‌కు భారీ తరలివచ్చిన ప్రజలు
- ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి
- కలెక్టర్ అద్వైత్‌కుమార్
- 169 అర్జీలు అందినట్లు వెల్లడి

మహబూబాబాద్, మార్చి 4 (నమస్తే తెలంగాణ): కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వినతులు వెల్లవెత్తాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలు తమ సమస్యలు విన్నవించేందుకు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్‌కు వినతిపత్రాలు సమర్పించారు. రేషన్ కార్డులు, డబుల్ బెడ్రూం ఇండ్లతోపాటు అనేక సమస్యలపై అర్జీలు పెట్టుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులను సమగ్రంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మొత్తం 169 అర్జీలు అందినట్లు తెలిపారు.

### డీఎస్‌వోపై చర్యలు తీసుకోవాలి

జిల్లా పౌరసరఫరాల సంస్థ అధికారి రాజేందర్ అవినీతిపై విజిలెన్స్ ద్వారా సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వర్‌రావు కలెక్టర్ అద్వైత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రతినెలా రేషన్ షాపులు, రైస్ మిల్లర్లు, పెట్రోల్, గ్యాస్ డీలర్లు, ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి ఏజెంట్లను పెట్టి మరీ లంచాలు వసూలు చేస్తూ పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నాడని, వెంటనే విచారణ జరిపి తీసుకోవాలన్నారు.

- తొర్రూరు మండలంలోని హచ్చుతండాలో ఇళ్ల మధ్యన డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి చెత్త వేయడంతో సమీప ఇళ్లలోని ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని, అక్కడి నుంచి డం పింగ్ యార్డును గ్రామ శివారుకు తరలించాలని స్థానికులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.
- కురవి మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, ప్రశ్నించినందుకు బీ ఉప్పలయ్య దాడులకు దిగుతున్నాడని అదే కాలనీకి చెందిన రూన్సీతోపాటు మరో నలుగురు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.
- మహబూబాబాద్ పట్టణంలోని సర్వేపల్లి రాధాకృష్ణ సెంటర్ సమీపంలో పాత ఇళ్లు కొని పక్కనే ఉన్న 11ఫీట్ల రోడ్డును ఆక్రమించి ఒక మహిళ అక్రమంగా నిర్మాణాలు చేస్తుందని, దీంతో ప్రజలు వెళ్లేందుకు రోడ్డు లేకుండా పోయిందని అదే కాలనీకి చెందిన ఎండీ గౌస్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

# పూలే స్ఫూర్తితో విద్యాభివృద్ధికి పాటుపడాలి

**మండల నోడల్ అధికారి రాందాస్**

నెల్లికుదురు, మార్చి 4 : దేశంలో బాలికా విద్యకు బాటలు వేసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో అందరూ విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల నోడల్ అధికారి ఏ రాందాస్ అన్నారు. టీపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మార్చి 10న నిర్వహించనున్న సావిత్రీ బాయి పూలే విగ్రహావిష్కరణ – మహిళా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను సోమవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఆలేరు పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు గుగులోత్ బాలు, మండల ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్, ఉదయ్ కిరణ్, నవీన్, గోవర్ధన్, రవి, భిక్షపతి, డీ భిక్షపతి, స్రవంతి, అనిత , గోవర్ధన్, సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కిషన్‌నాయక్

# 'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 4 : పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్ సూచించారు. సోమవారం పట్టణంలోని గాదె రుక్మారెడ్డి హైస్కూల్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షలంటే విద్యార్థులు భయాన్ని వీడి ప్రశాంత వాతావరణంలో రాయాలన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గంధసిరి జ్యోతిబసు, సింహాద్రి, రాకేశ్, వినయ్, చరణ్ పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

కేసముద్రం, మార్చి 4: చికిత్స పొందుతూ మహిళ మృతిచెందిన ఘటన సోమవారం మండలంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. కేసముద్రం విలేజ్‌కు చెందిన గుండెల వినోద నాలుగు రోజుల క్రితం పురుగుల మందు తాగింది. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం మానుకోట ఏరియా వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది.

# కేసముద్రం మార్కెట్‌లో మిర్చి బస్తాలు మాయం

కేసముద్రం, మార్చి 4: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి బస్తాలు మాయమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆలేరు గ్రామానికి జలేంధర్ అనే రైతు నాలుగు బస్తాల మిర్చి, తిరుమలయ్య అనే రైతు రెండు బస్తాలు మార్కెట్‌కు తెచ్చారు. గత నెల 28న కాంటాలు కాకపోవడంతో ఇంటికి వెళ్లి తిరిగి 29న ఉదయం మార్కెట్‌కు వచ్చారు. మార్కెట్‌లో మిర్చి బస్తాలు లేకపోవడంతో ఆందోళనకు గురైన రైతులు అదే రోజు మార్కెట్ అధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐదు రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు వేడుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

I, **PULI AMITHA** (New Name), previously called **PITTALA AMITHA** (Old Name), R/o. 2-10-678/2, Teachers Colony, Phase-I, Hanamkonda Mandal, Hanumakonda District - 506001, T.S., India. solemnly declare

**PLOT FOR SALE**

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178.

NTW-00

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

**మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్**

# ఉచిత విద్యుత్‌తో పేదలకు లబ్ధి

లబ్ధిదారులకు జీరో విద్యుత్‌బిల్లును అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, మార్చి 4 : నిరుపేదల కోసమే తెలంగాణ ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మార్వో సెంటర్‌లో ఆయన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలోని 90శాతం మంది పేదలకు ఈ పథకంతో లబ్ధి చేకూరుతుందన్నారు. రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్ ఉన్న కుటుంబాలకు వర్తిస్తుందని చెప్పారు. ప్రజాపాలన ద్వారా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే ఎంపీడీవో కార్యాలయం, మున్సిపల్ కేంద్రంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశామన్నారు. తండాలు, గ్రామాల్లో ఈ పథకంపై మరింత అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చుక్కల ఉదయ్‌చందర్, గణపురపు అంజయ్య, గొల్ల ప్రభాకర్, అల్లం నాగేశ్వరరావు, సత్యపాల్ రెడ్డి, జిల్లా విద్యుత్ అధికారి నరేశ్, డీఈ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

కేసముద్రం: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో పర్యటించి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. అనంతరం ఇటీవల మరణించిన నాగెల్లి రామతార, సట్ల భిక్షం, అంబటి భిక్షపతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గంట సంజీవరెడ్డి, అల్లం నాగేశ్వర్‌రావు, గుగులోత్ దస్రూనాయక్, బండారు వెంకన్న, మూల భూలోక్‌రెడ్డి, సట్ల శ్రీను, బీరం గోపాల్‌రెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

### పాఠశాలలో గాంధీ విగ్రహావిష్కరణ

నెల్లికుదురు: పాఠశాలలో వసతులు కల్పించే బాధ్యత నాది.. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ అన్నారు. మండలంలోని పార్వతమ్మగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, యాదవరెడ్డితో కలిసి సోమవారం పాఠశాలలో డిజిటల్ తరగతులు, ఆవరణలో దాతల సహకారంతో ఏర్పాటు చేసి గాంధీవిగ్రహాన్ని ప్రారంభించారు. హెచ్ఎం నరేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రహరీతోపాటు మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేస్తానన్నారు. వైస్ ఎంపీపీ వెంకటేశ్, నాయకులు యదళ్ల యాదవరెడ్డి, ఎంపీటీసీ పెరుమాండ్ల గుట్టయ్య, నాయకులు సత్యపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎంపీడీవో బాలరాజు, ఎస్ యుగేంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

# అవిశ్వాసం నెగ్గింది..

మాట్లాడుతున్న ఆర్డీవో అలివేలు

- కలెక్టర్ ఉత్తర్వులతో తదుపరి చర్యలు
- ఆర్డీవో అలివేలు

మహబూబాబాద్, మార్చి 3 : మహబూబాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో(ప్రిసైడింగ్ అధికారి) అలివేలు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 38మంది సభ్యులు పాల్గొనాల్సి ఉండగా, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు సహా 34మంది హాజరయ్యారు. వారిలో వైస్ చైర్మన్ ఫరీద్‌పై పెట్టిన అవిశ్వాసానికి 30మంది మద్దతు తెలుపగా, ఒక సభ్యుడి ఓటు చెల్లలేదు. సీపీఐకి చెందిన ఇద్దరు తటస్థంగా ఉన్నారు. మొత్తానికి వైస్ చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఉత్తర్వుల మేరకు మరోసారి మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేస్తామని ఆర్డీవో అన్నారు. నూతనంగా వైస్ చైర్మన్‌ను ఎన్నుకోవడానికి 36 మంది కౌన్సిలర్లు, ఎక్స్‌అఫీషియో మెంబర్లు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీతో కలిపి 38మందికి గానూ 26 మంది ఓట్లు వేయాల్సి ఉంటుందన్నారు. కాగా, మున్సిపల్ ప్రత్యేక సమావేశం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎస్పీ ఆదేశాలతో 144 సెక్షన్ అమలు చేశారు. డీఎస్పీ తిరుపతిరావు నేతృత్వంలో టౌన్ సీఐ దేవేందర్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ప్రజల భద్రతే పోలీసుల బాధ్యత : డీఎస్పీ

అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ తిరుపతిరావు

కురవి, మార్చి 4 : విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉంటే సమాజంలో జరిగే అన్యాయాలపై ప్రజలను చైతన్యవంతులను చేయొచ్చని మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు సూచించారు. ఎస్సీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని నాగార్జున విద్యాలయంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన, సైబర్ నేరాలు, బాల్య వివాహాల నిర్మూలన, విద్యార్థి దశ, సామాజిక బాధ్యత అనే అంశాలపై సోమవారం కురవి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. డీఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. చట్టాలపై అవగాహన ఉంటేనే విద్యార్థులు సమాజ మార్పులో కీలక వ్యక్తులుగా వ్యవహరిస్తారన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో విద్యార్థులు పడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ సర్వయ్య, కురవి ఎస్సై గోపి, పాఠశాల కరస్పాండెంట్ భూక్యా రవి, కవిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

# మున్సిపల్ ఆదాయం పెంచుకోవాలి

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్**

డోర్నకల్, మార్చి 4 : మున్సిపాలిటీ ఆదాయం పెంచుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రూనాయక్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రత్యేక సమావేశం మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అధ్యక్షతన నిర్వహించారు. 2024-25 సంవత్సరానికి రూ.7.60 కోట్ల అంచనాతో రూపొందించిన బడ్జెట్‌ను కౌన్సిల్ ఆమోదం కోసం అధికారులు ప్రవేశపెట్టారు. అనంతరం మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ వీరన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో తాగునీటి ఎద్దడి రాకుండా ఎస్‌డీఎఫ్ నుంచి నిధులు కేటాయించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 25 కోట్లు మంజూరు చేయిస్తానని చెప్పారు. పారిశుధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలన్నారు. మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైస్ చైర్మన్ కేకోటిలింగం, కమిషనర్ నరేశ్‌రెడ్డి, మేనేజర్ నాగరాజు, కౌన్సిలర్లు జనార్దన్, అశోక్, వీరన్న, మౌనిక జైన్, రాధిక, భాగ్యలక్ష్మి, కోఆప్షన్ సభ్యుడు అజిత్‌మియా, రాంభద్రం, హెల్త్ అసిస్టెంట్ అహ్మద్ పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య రాకుండా చూస్తాం

**డివిజనల్ పంచాయతీ అధికారి గంగాభవాని.. 'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన**

చేతిపంపును పరిశీలిస్తున్న డీఎల్పీవో గంగాభవాని

ఇనుగుర్తి, మార్చి 4 : లాలుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలకు తాగునీటి సమస్యలు రాకుండా చూస్తామని డివిజనల్ పంచాయతీ అధికారి గంగాభవాని తెలిపారు. సోమవారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన 'లాలుతండాలో నీళ్ల గోస' అనే కథనానికి ఆమె స్పందించి, సోమవారం లాలుతండాలోని తాగునీటి వనరులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ.. వేసవికాలం సమీపించడం, రిజర్వాయర్లలో నీళ్లు లేకపోవడం, లాలుతండా జిల్లా చివరన ఉండడంతో మిషన్ భగీరథ నీటి అందించలేక పోతున్నామన్నారు. ఈ నెల 17 నుంచి దాదాపుగా భగీరథ నీరు అందించడం సాధ్యం కాదని తెలిపారు. ప్రత్యామ్నాయంగా గ్రామంలోని బావులు, బోర్లు, చేతిపంపుల ద్వారా తాగునీరు అందిస్తామని తెలిపారు. వాడకంలో లేని వాటిని తక్షణమే పంచాయతీ కార్యదర్శులు బాగు చేయించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవన్నారు. ఆమె వెంట కేసముద్రం ఎంపీవో ప్రసాద్‌రావు, గ్రామ కార్యదర్శి గండు వినోద్, మాజీ సర్పంచ్ బానోత్ రామన్ననాయక్, మాజీ ఉపసర్పంచ్ గుగులోత్ నరేందర్ ఉన్నారు.

# మహిళలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

నర్సింహులపేట, మార్చి 4 : మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ అన్నారు. సోమవారం కౌసల్యదేవిపల్లి, జయపురం, బొజ్జన్నపేటలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడ్డారు. పురుషులతో సమానంగా ఆడపిల్లలను చదివించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చుక్కల మందు వేయించాలి

నర్సింహులపేట, మార్చి 4: మండల కేంద్రంలో సోమవారం రెండో రోజు పల్స్ పోలియో కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో మురళీధర్‌తోపాటు రాష్ట్ర పరిశీలకుడు శ్రీకాంత్ పరిశీలించారు. ప్రతి ఇంటికి తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి వైద్యాధికారి చైతన్య, సీహెచ్‌వో బాలాజీ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సత్యనారాయణ, ఏఎన్ఎం ప్రసన్నకుమారి, జ్యోతి, వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ సుహాసిని పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కు వినతి

చిన్నగూడూరు, మార్చి 4 : ఉగ్గంపల్లి గ్రామ శివారులో 108 సర్వేనంబర్‌లోని ప్రభుత్వ భూమిని సంత్‌సేవాలాల్ గుడి నిర్మాణానికి కేటాయించాలని గ్రామస్తులు డీఎస్ వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.రామచంద్రూనాయక్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# డీపీఆర్వోగా రాజేంద్రప్రసాద్

మహబూబాబాద్ రూరల్, మార్చి 4 : ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు డిప్యుటేషన్‌లో ఉన్న డీపీఆర్వో శ్రీనివాస్‌రావు జనగామ జిల్లాకు బదిలీ అయ్యారు. జనగామ డీపీఆర్వోగా విధులు నిర్వర్తిస్తున్న రాజేంద్రప్రసాద్‌ను జిల్లాకు బదిలీ చేశారు. రెండు మూడు రోజుల్లో విధుల్లో చేరనున్నారు.

# 'మామిడి'లో సస్యరక్షణతో అధిక లాభాలు

తొర్రూరు, మార్చి 4 : మామిడి తోటల్లో రైతులు సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక లాభాలు పొందవచ్చని నా బార్డ్ ఏజీఎం ఎల్ .చంద్రశేఖర్, ఉద్యాన అధికారి రాకేశ్ సూచించారు. నా బార్డ్ సహకారంతో సిరి సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని చెర్లపాలెం గ్రామ రైతు కరుణాకర్‌రెడ్డి మామిడి తోటలో క్లైమేట్ చేంజ్ ప్రోగ్రాంలో మామిడి రైతులకు ఫ్రూట్ ప్రొటెక్షన్ బ్యాగులు కట్టే విధానంపై సోమవారం అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ.. మామిడి కాయలకు రక్షణ సంచులు పిందె దశలో ఏర్పాటు చేస్తే ఆరోగ్యకరమైన, నాణ్యమైన దిగుబడి పొందవచ్చన్నారు. శ్రీనివాస్, రైతులు కర్ణాకర్‌రెడ్డి, నరేశ్ పాల్గొన్నారు.

# నిందితుల అరెస్టు.. రిమాండ్

దంతాలపల్లి, మార్చి 4 : మండల కేంద్రంలో బిర్యానీ సెంటర్‌పై దాడి చేసిన ఘటనలో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రానికి చెందిన యువకులు మద్యం మత్తులో బిర్యానీ సెంటర్ ఎదుట హంగామా చేయడంతో పాటు నిర్వాహకుడిపై దాడి చేశారని అన్నారు. అడ్డుకున్న పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతోపాటు వారిపై దురుసుగా ప్రవర్తించిన మండల కేంద్రానికి చెందిన ముగ్గురు యువకులపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. సోమవారం అర్జున్, యువరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని, మరో వ్యక్తి ప్రవీణ్ పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

# హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

కేసముద్రం, మార్చి 4 : మహిళలు తమ హక్కులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని జిల్లా మహిళా సాధికారిత కేంద్రం జెండర్ నలమాస అరుణ అన్నారు. ఈ నెల 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో మహిళలకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, బాల్య వివాహాలను నిర్మూలించాలని సూచించారు. ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే 1098, 1811, 100, 1930 నంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్ సువర్ణ, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్

చిన్నగూడూరు, మార్చి 4 : పదో తరగతి విద్యార్థుల జీవితంలో తొలిమెట్టని, కష్టపడి చదివితేనే భవిష్యత్ బంగారుమయమవుతుందని సైకాలజిస్టు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరికిపండ్ల అశోక్ అన్నారు. ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో సోమవారం నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సమయాన్ని వృథా చేసుకోకుండా, కష్టపడి చదివితేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో ఎస్‌వో లలిత, ఉపాధ్యాయులు రాజమణి, సుజాత, సరోజ, శారధ, శ్రీవాణి, సునీత, సరోజినీదేవి పాల్గొన్నారు.

# తెలంగాణ కళా వేదిక జిల్లా అధ్యక్షుడిగా పాపయ్య

తొర్రూరు, మార్చి 4: తెలంగాణ కళావేదిక జిల్లా అధ్యక్షుడిగా రావుల పాపయ్య నియమితులయ్యారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు నకిరేకంటి కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గజ్వేల్ ప్రతాప్, కార్యదర్శి జవ్వాజి ప్రవీణ్‌కుమార్‌కు పాప య్య కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు సంఘం నాయకుల అరెస్ట్ సిగ్గుచేటు

బయ్యారం, మార్చి 4 : రైతు సంఘం నాయకుల అరెస్టు సిగ్గుచేటని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. ఖమ్మం మార్కెట్ ఎదుట శాంతియుతంగా ధర్నా చేస్తున్న రైతులు, రైతు సంఘం నాయకుల అరెస్టుకు నిరసనగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వెంకట్రాంపురంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్న, రామచంద్ర, మురళి, వల్లాల భిక్షం, తేజావత్ హుస్సేన్, అజ్మీరా తేజ, వల్లాల మధు, భిక్షం, సుజాత, అండమ్మ, శ్రీహరి పాల్గొన్నారు.

### దంతాలపల్లిలో నిరసన

దంతాలపల్లి: మండల కేంద్రంలోని బొడ్లాడ క్రాస్ వద్ద వరంగల్–ఖమ్మం రహదారిపై రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షుడు ఊడుగుల లింగన్న మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అక్రమంగా అరెస్టు చేస్తున్నదని, దోపిడీకి పాల్పడుతున్న వ్యాపారులు, దళారులపై చర్యలు తీసుకొని, అరెస్టు చేసిన రైతు సంఘం నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాకన్న, హరీశ్, రమేశ్, అశోక్, లక్ష్మణ్, సందీప్ పాల్గొన్నారు.

బయ్యారం: ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

# ఎంపీ అభ్యర్థిగా కవిత ప్రకటనపై హర్షం

మరిపెడ, మార్చి 4 : బీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా మాలోత్ కవిత ఎంపికపై జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు హర్షం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోమారు కవితకు అవకాశమివ్వడం ఆమె పనితీరుకు నిదర్శమన్నారు. భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు.

# ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

మహబూబాబాద్ రూరల్, మార్చి 4 : జిల్లాలో 19 పరీక్ష కేంద్రాల్లో సోమవారం ఇంటర్ ప్రథమ సంవత్సరం మ్యాథ్స్, బోటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో 3,824మందికి 3,650 మంది, ఒకేషనల్ విభాగంలో 1,395 మందికి 1,240 మంది పరీక్షలు రాసినట్లు జిల్లా ఇంటర్ అధికారి సత్యనారాయణ తెలిపారు.

# దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, మార్చి 4 : పట్టణ శివారులోని అనంతారం ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ అమరావతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గడువు తేదీని మార్చి 11 వరకు పొడిగించామని, ఆన్‌లైన్